ఆమె ధరించిన పలుచని నైటీలోనుంచి ఆమె శరీరపు ఒంపుసొంపులు బహిర్గతమవుతూన్నాయి. ఆమె నిలబడిన తీరు ప్రొవేకింగ్‌గా వుంది. యశస్విలో కదలిక లేదు.

తపోభంగం కాని విశ్వామిత్రునిలా భవిష్యత్ దర్శనం చేస్తున్న యోగిపుంగవునిలా

మౌనిలా
తపస్విలా

ఒక నిశ్శబ్ద చిత్రంలా అతనలాగే కూర్చుని వున్నాడు.

అనూధ క్షణం తదేకంగా అతన్ని చూసి, అతని ముఖాన్ని చేతులలోకి తీసుకుని, అతని పెదవులపై ముద్దుపెట్టుకుంది, కాంక్షతో కాదు కసితో.

ఒకప్పుడు ఆ స్పర్శతో అతనిలో సప్తస్వరాలు పలికేవి.

కోరిక ఝుంఝూమారుతంలా ముంచెత్తేది.

కాని, ఇప్పుడు మేరు పర్వతంలా గంభీరంగా, అలలు లేని సముద్రంలా నిశ్చలంగా కూర్చున్నాడు.

ఆ కళ్ళు నిర్లిప్తతతో శూన్యంలోకి చూస్తున్న ఆ కళ్ళని చూసి భయపడింది అనూధ.

"అంకుల్! యశస్వి ..." కంగారుగా అంది.

"నటిస్తున్నాడేమో!" హిమాలయ్ అతని దగ్గరగా వచ్చి అతని చెంప పై బలంగా కొట్టాడు.

అయినా అతనిలో చైతన్యం లేదు.

హిమాలయ్ నిటారుగా అయ్యాడు.

ఆ ఇద్దరూ ముడివడిన భృకుటితో ఒకరి ముఖం మరొకరు చూసుకుంటూండిపోయారు.

హఠాత్తుగా యశస్వి కదిలి, గదిలోకి వెళ్ళిపోయాడు.

"ముందు అతను వున్న ఆ గది తలుపులు వేసెయ్యి" చెప్పాడు హిమాలయ్.

అనూధ ఒక్కంగలో వెళ్ళి గది తలుపు లాక్ చేసింది.

"నీ భర్తకి మతి చెలించింది"

ఉలిక్కిపడిందామె.

"సందేహం లేదు. ఇవి పిచ్చి లక్షణాలే!"

"మనం మాట్లాడుతున్నదేదీ వినిపించడంలేదా అతనికి?" తేరుకుంటూ అడిగింది.

"ఏమో" భుజాలు కుదిపాడు

"నీకు నాకు మధ్య సెక్స్ సంబంధం వుందని వూహించని అతనికి పెద్ద షాక్ తగిలింది. బహుశా ఆ షాక్‌తోనే అతను పిచ్చివాడయిపోయి వుండవచ్చు"

అనూధ ముఖంలోకి క్రమేపీ చిరునవ్వు వచ్చింది.

* * *

ఇంట్లోంచి బయటకి వచ్చిన రుషి అశాంతిగా అసహనంగా అగమ్యంగా తిరుగుతున్నాడు. గడచిపోయిన సంఘటనలు కళ్ళముందు మెదలుతుంటే, అతని పిడికిళ్ళు బిగుసుకుంటున్నాయి.

గ్రీష్మ గుర్తురాగానే పళ్ళు కొరుక్కున్నాడు.

'అపవిత్రురాలు' ఏహ్యత, జుగుప్స మిళితమైన భావంతో ఛీత్కరించాడు.

జరిగినదాంట్లో గ్రీష్మ తప్పేమిటి అని అతను ఆలోచించడంలేదంటే అది అతని తప్పు కాదు. పవిత్రత, పాతివ్రత్యం అనే గుణాలని స్త్రీ జాతికి ఆపాదించిన ఈ సంఘంలో మనిషే ఆతడు కూడా.

ప్రభాత్ కోరిక తీర్చి, డబ్బు తెస్తానని గ్రీష్మే మొదట తనంతట తానుగా ప్రపోజ్ చేసిందని అతనికి యాదృచ్ఛికంగానే గుర్తువచ్చింది.

చిత్రంగా ఆమె ప్రభాత్ కోరిక తీర్చడానికి వెనుక అనుభవించిన మానసిక సంఘర్షణ అంతర్మధనం అతనికి గుర్తు రాలేదు. ఆమె ఎవరికోసం పవిత్రతని కోల్పోయిందో అసలే గుర్తు రాలేదు.

అతని దృష్టిలో ఆమె అపవిత్రురాలు! అంతే!

పగలంతా తిరిగి తిరిగి అలసిపోయిన రుషి ఎదురుగా కనిపించిన 'గోల్డెన్‌బార్'లోకి అసంకల్పితంగానే నడిచాడు.

తన కొలీగ్స్ ప్రకాష్, సూర్యనారాయణ వేణు, హరికృష్ణ బృందం ఒక టేబిల్ దగ్గర హాలాహలం లాంటి అమృతాన్ని సేవించే ప్రయత్నంలో వున్నారు.

రుషిని అక్కడ చూడగానే తాత్కాలికంగా మందు మాట మరచిపోయి అతన్ని చుట్టుముట్టారు.

"మీరిక్కడ ఈ సమయంలో!" ఆశ్చర్యం ధ్వనించింది హరికృష్ణ స్వరంలో

"మీరు బైపాస్ సర్జరీ చేయించుకోవాలని లీవ్ పెట్టారు?" సూర్యనారాయణ విస్మయంగా చూశాడు.

"ఆపరేషన్ అవసరం లేదన్నారు" బలవంతాన నవ్వుతూ అన్నాడు.

"నిజమా?" ఎలా జరిగిందిది?

రుషి చెప్పాడు

"మైగాడ్! ప్రతిరోజూ పేపర్లలో చూసే వార్తలేవీ అబద్ధం కాదన్నమాట! రోగి కొనవూపిరితో వుండగానే మార్చురీలో పడేసారని, కేన్సర్ వున్న



# షాక్

సుమతి, సుశీల చిన్నప్పటి నుంచీ హైస్కూల్ చదువు పూర్తయే వరకూ కలిసి చదువుకున్నారు. కాలేజీలో అడుగు పెట్టేసరికి సుశీల వాళ్ళ నాన్నగారికి రాజమండ్రి నుంచి హైదరాబాదు ట్రాన్స్ఫర్ అయింది. సుశీల, సుమతిని విడిచిపెట్టలేక హైదరాబాదు వెళ్ళిపోయింది. ఆ తర్వాత ఇద్దరి మధ్యా ఉత్తరాలే నడిచాయి కాని ఇద్దరూ కలుసుకోలేక పోయారు.

రాజమండ్రిలో సుమతి, హైదరాబాదులో సుశీల కాలేజీ చదువులు పూర్తిచేసి డిగ్రీలు చేతుల్లో పట్టుకున్నారు. సుశీల పెద్ద చదువులు చదవాలని నిర్ణయించుకుంది. సుమతి ఏం చేస్తుందా అని సుశీలకి అనిపించింది. అయితే ఆ సందేహం సుమతి పంపిన శుభలేఖతో సుశీలకి తీరిపోయింది. శుభలేఖలో పెళ్ళికి తప్పకుండా రమ్మని సుమతి ఉత్తరం రాసింది.

సుమతిది చాలా రిజర్వ్‌డ్ స్వభావం. సుమతికి చెప్పుకోదగ్గ స్నేహితురాలే కాక ఒకే ఒక స్నేహితురాలు కూడా సుశీలే. అయితే సుశీలది 'స్పీడ్ పోస్ట్' లాంటి స్వభావం. హైదరాబాద్ వెళ్ళాక 'ఇక చెప్పక్కరలేదు' అన్నట్లు మారిపోయింది. అమ్మాయిలను మించి అబ్బాయిలతో స్నేహంచేస్తూ సరదాగా గడపటం మొదలుపెట్టింది.

ఒక బాయ్‌ఫ్రెండ్‌తో హోటల్‌కి వెళ్ళి మసాలా దోసె, ఐస్‌క్రీం తిని బిల్ పే చేయించేది. ఇంకో బాయ్ ఫ్రెండ్‌ని స్కూటర్ మీద ఇంటి దగ్గర డ్రాప్ చేయమని కోరేది. ఇంకో బాయ్ ఫ్రెండ్‌తో సినిమాకి వెళ్ళేది.

ఎవరేనా అమ్మాయిలు ఏదయినా అంటే "మీరు గర్ల్ ఫ్రెండ్స్‌తో వెళ్తారు. నేను బాయ్ ఫ్రెండ్స్‌తో వెళ్తాను. అంతే" అని నోరు మూయించేది.

అలా మారిన సుశీల, సుమతి పెళ్ళికి వెళ్ళి స్పెషల్ ఇంట్రెస్ట్ తీసుకుంది.

మూడు ముళ్ళూ పడ్డాయి. మూడు రాత్రుళ్ళూ వచ్చాయి. శోభనం గదిలోకి సుమతిని స్వయంగా అలంకరించి పంపుతూ "సుమ్మూ, ఒక్కటి అడుగుతాను. తప్పకుండా చెప్పాలి. నువ్వు చెప్పింది ఎవరికీ చెప్పను" అని చేతిలో చేయి వేసింది సుశీల.

"అడగవే" అంది సుమతి.

"మీరిద్దరూ మేడ్ ఫర్ ఈచ్ అదర్ లాగా ఉన్నారు. నాకు ఇటువంటి మొగుడు చచ్చినా దొరకడు. అయితే పెళ్ళికి ముందర నీకు ఎవరితోనయినా సంబంధం వుందా?" అని సుశీల అడిగింది.

సుమతికి షాక్ తగలలేదు.

"ఉంది" అంది.

సుశీలకి షాక్ తగిలింది.

"ఎవరితోనే" మెల్లిగా అడిగింది.

"మావారితోనే" మెల్లిగా చెప్పింది సుమతి!

— తాజీప్రసాద్